# NSS (NATIONAL SERVICE SCHEME)

# NSS UNIT, GDC, ATMAKUR(K)

## NSS ACTIVITIES 2017-2018

## NSS REGULAR ACTIVITIES

The **NSS unit GDC Atmakur(k)** conducted various **NSS regular activities** for the academic year **2017-18.**

**June, 2017**

1. **Observance of International Day of Yoga.**
2. Clean & Green Programme in the college on Third Saturday.

**July, 2017**

3. Clean & Green Programme in the college on Third Saturday.
4. Enrolment of NSS volunteers by organizing NSS orientation classes to motivate students.
5. Celebration of the **"WORLD POPULATION DAY"** on 11th of July.

**August, 2017**

6. Enrolment of NSS volunteers and conducting of NSS Orientation classes to upgrade their personality development And service motive attitude.
7. Celebration of the **International Youth Day** on 12th of August.
8. Celebration of the **Independence Day**.

9. Blood grouping awareness- programme for volunteers
10. Clean & Green Programme in the college on third Saturday.

**September,2017**

**11.** Plantation of saplings in the college campus for improving Greenery in the campus.

**12.** Special Meeting on **PERSONALITY DEVELOPMENT**.

**13.** Celebration of the **Teachers day on 05-09-2017.**

**14.** Observation of the **International Literacy Day** i.e.08-09-2017

15. An Awareness Programme on **"International Day For the Preservation of Ozone Layer" on 16-09-2017**

**16.** Celebration of the "**NSS Day"on 24-09-2017**.

**17.** Clean & Green Programme in the college on Third Saturday.

**October, 2017**

**18.** Celebration of **the "National Blood Donation Day"** by conducting special meeting on Importance of Blood donation, Followed by Blood donation programme by NSS volunteers.

**19.** Celebration of International teacher's day on 05-10-2017.

**20.** Celebration of the **Communal Harmony Day** by conducting essay and elocution competition on the importance of communal harmony and **International Day of Non-Violence** On 2nd October on the eve of **Gandhi jayanthi**.

**21.** Clean & Green Programmes at the Atmakur (K) slum areas.

**22.** Shram dan programmes in the college.

23. Rashtriya Ekta Diwas-Rally-Pledge on National Integration on 31-10-2017.

24. Clean & Green Programme in the college on Third Saturday.

**November, 2017**

**25.** To celebrate "**National Integration Day"** on 19-11-2017.

**26.** Constitution day celebrated on 26-11-2017

**27.** Special lecture on AIDS and its implications.

**28.** Clean &Green programme on third Saturday.

**December, 2017**

**29.** To organize a rally to create awareness on AIDS syndrome and its pathological and social implications on **"World AIDS Day"** i.e. 01-12-2017

**30.** To organize a field trip to nearby handicapped centre on International Day of People with Disability i.e. 03-12-2017.

**31.** To celebrate **"World Human Rights Day"** on 10th December,

**32.** Conducting of Social Awareness Programmes like Prevention of Child marriages, Anti dowry system, Vaccination, Environmental protection etc.

**33.** Clean & Green programme in college campus on Third Saturday.

**34.** To celebrate **"National Youth Day"** on 12-01-2018.

**January, 2018**

**35.** To celebrate **"Republic Day".**

**36.** To conduct Shramdanam programmes in the college.

**37.** Guest lecture on "Leadership Qualities".

Clean & Green Programme in the college on Third Saturday.

**February&March 2018**

**38.** Clean and Green Programme.

**39.** Career guidance to the volunteers by an Human Resource Development expert.

**40.**Counseling classes for volunteers to prepare for university Exams.

Clean & Green Programme in the college on Third Saturday.

**April&May-2018**

41.waterning the Plants,Sramadhanam & Clean and Green Programmes at College premises and slum areas

42. Creating awareness on some important international days.

Clean & Green Programme in the college on Third Saturday.

# NSS UNIT

## GOVT. DEGREE COLLEGE, ATMAKUR (K)

### International Day of Yoga DT: 21-06-2017

**STILL IMAGES & NEWS PAPER CLIPPINGS**








ఆత్మకూరు గ్రామీణ: బాలికోన్నత పాఠశాల విద్యార్థినులతో యోగా చేయిస్తున్న సరోజిని మాతాజీ



బండి ఆత్మకూరు: ఆదర్శ పాఠశాలలో శవాసనం వేసిన విద్యార్థులు



మహానంది: తిమ్మాపురం పాఠశాలలో ధ్యానం చేస్తున్న విద్యార్థులు

# సంపూర్ణ ఆరోగ్యం యోగాతోనే సాధ్యం

**ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే:** సంపూర్ణ ఆరోగ్యం యోగా సాధనతోనే సాధ్యమౌతుందని ఎస్టీబీసీ సీఐ జానకీరామ్ అన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు యోగా ప్రాధాన్యతపై ఆయన అవగాహన కల్పించారు. యోగా అంటే కేవలం ఆసనాలు మాత్రమే కాదని, శరీరం చేసే పనులను నియంత్రణలో ఉంచే ఓ సాధనమని అన్నారు. యోగాసనాల్తో ఆరోగ్యం బాగ ఉంటున్నారు. శ్వాసపై దృష్టి పెట్టి మనస్సును నియంత్రించుకుంటే మానసిక ప్రశాంతత ఆరోగ్యం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు విజయ్‌కుమార్, ఉప ప్రధానాచార్యులు నాగరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ అధికారి అనిల్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఆత్మకూరు గ్రామీణ:** విద్యార్థి దశలో ఏకాగ్రత ముఖ్యమని యోగా గురువు సరోజిని మాతాజీ అన్నారు. స్థానిక బాలికోన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థినులచే యోగా సాధన చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగా అనేది ఒక వ్యాయామం కాదని అది ఆధ్యాత్మిక జీవన శైలిలో భాగమన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కాంతమంతిరమ్మ, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సత్యనాయక్ ఆధ్వర్యంలోను, అమలాపురం గ్రామం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య ఆధ్వర్యంలోను యోగా సాధన చేయించారు.

**బండిఆత్మకూరు:** రోజూ తెల్లవారుజామున యోగా చేస్తే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని



ఎస్టీబీసీ సీఐ జానకీరామ్

ఆదర్శ పాఠశాల తాత్కాలిక ప్రిన్సిపల్ పీర్‌బాషా అన్నారు. గురువారం ఆదర్శ పాఠశాల, జ్యోతి, రామమేంద్ర పాఠశాల, తదితర పాఠశాలల్లో విద్యార్థులు యోగాసనాలు వేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సూర్యనమస్కారాసనం, శవాసనం తదితర ఆసనాలు వేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**మహానంది:** నిత్యయోగాతో శరీరానికి దృఢత్వం, మనసుకు శాంతి, ఆరోగ్యం పదిలంగా ఉంటుందని యోగా గురువు వెంకటేశ్వర్లు అన్నారు. యం.తిమ్మాపురంలోని జడ్పీ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాలలో బుధవారం సమరసత సేవాసంస్థ, యోగా గురువుల ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. సమరసత సేవాసంస్థ ప్రతినిధి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ భారతీయ యోగాశాస్త్రాన్ని ప్రపంచవ్యాప్తంగా యోగా గురువులు అందిస్తూ వస్తున్నారు. ఆదర్శ పాఠశాల ఉప ప్రధానాచార్యులు జీఎం బాషా మాట్లాడుతూ యోగా విశిష్టతను తెలిపారు. మండలంలోని పలు పాఠశాలలు, కళాశాలల్లో యోగా కార్యక్రమాలు జరిగాయి.

**వెలుగోడు:** యోగాతో మానసిక ఒత్తిడి తగ్గుతుందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాంభూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో ఏకాగ్రత పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





వెలుగోడు: మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రాంభూపాల్‌రెడ్డి

**సున్నిపెంట:** యోగా సాధనతో ఆరోగ్యం లభిస్తుందని యోగా గురువు నరేంద్ర అన్నారు. బుధవారం సున్నిపెంటలోని ప్రభుత్వ ప్రాజెక్టు ఉన్నత పాఠశాలలో సమరసత ఆధ్వర్యంలో యోగా ఆవశ్యకతను, ప్రాధాన్యతను ఆయన తెలియపరిచారు. రోజూ యోగా, ఆసనాలు, ధ్యానం చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్. శ్రీనివాసులు, సమరసత సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, టీసీ సంక్షేమ గురుకులంలోనూ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులతో యోగా, ఆసనాలు, ధ్యానం చేయించారు.

# సహజ సిద్ధ ఆరోగ్య సంరక్షిత ఆయుధం.. యోగ!

**శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే:** సహజ సిద్ధ ఆరోగ్య సంరక్షిత ఆయుధం.. యోగ అని వక్తలు పేర్కొన్నారు. శ్రీశైల మహాక్షేత్రంలో బుధవారం అంతర్జాతీయ యోగా కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు దేవస్థానం సిబ్బంది, ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బంది, స్థానికులు, జిల్లా పాఠశాల విద్యార్థులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యోగా దినోత్సవాన్ని గురించి ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు దేవస్థానం ముందుగానే ఏర్పాట్లు చేసిన టీ-షర్ట్‌లను

గింది. ఈ సందర్భంగా యోగాసనాల వల్ల కలిగే ప్రయోజనాలను నిపుణులు వివరించారు. యోగాసనాల వల్ల శరీరావయవాల్లో మార్పుల వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. అన్ని అవయవాల్లో కదలిక వచ్చి సంపూర్ణమైన ఆరోగ్యాన్ని యోగా వల్ల సిద్ధిస్తుందన్నారు. శివుని భక్తిగీతాలతో ప్రారంభించిన యోగాసనాల కార్యక్రమం అందర్నీ ఆకట్టుకుంది. ఆలయ ప్రధానార్చకులు ఎం. మల్లికార్జునస్వామి తలకిందులుగా యోగాసనాలు వేసి నిల్చుంది,

యోగాసన కార్యక్రమంలో పాల్గొన్నారు. యోగ వల్ల పరిపుష్టమైన ఆరోగ్యం సంప్రాప్తిస్తుందన్నారు. అంతటి పుణ్యక్షేత్రంలో యోగాసనాలు వేయడం అదృష్టంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో భరత్‌గుప్తా మాట్లాడుతూ.. యోగాసనాలు ఆరోగ్య సంరక్షణకు అవసరం అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేసి ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఇక నుంచి ప్రతి ఏటా యోగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించడానికి


ఫోన్: 7
ఆ
★ ఆర్యా
★ ది
ఆయుష్షు

# యోగా స్ఫూర్తి...ఆరోగ్య దీప్తి..



మాట్లాడుతున్న ఆలయ ఈవో భరత్ గుప్తా











### ఆత్మకూరులో

### విద్యార్థులు యోగా సాధన అలవర్చుకోవాలి

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినం

శ్రీశైలం:

శ్రీశైల దేవస్థానం ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. భ్రమరాంబామల్లికార్జునస్వామివార్ల ఆలయప్రాకార దక్షిణ మాడ వీధిలో సికింద్రాబాద్ గోయోగశాల కేంద్రం ఆచార్యులు ప్రకాశ్, భాను, రవి, నిఖిల్, వంశీ, సంత ప్రకాశ్ పర్యవేక్షణలో సుమారు వెయ్యి మంది పలు ఆసనాలు వేశారు. ఉదయం 8 గంటలకు అర్చకులు, వేదపండితులు, అధికారులు జ్యోతిప్రజ్వాలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ తరువాత శివ భజన సంకీర్తన చేసి అందరిచేత సూక్ష్మవ్యాయామం చేయించారు. యోగాసనాలు వేసేవారు వరుసక్రమంలో కూర్చుండి ప్రాణయామం (శీతలి, నాడిశోధన, భ్రామరి) చేశారు. చివరగా శ్రీమల్లికార్జునస్వామివారి ఆలయప్రధానార్చకులు పీఠం మల్లయ్యస్వామి శీర్షాసనం వేసి ఆహూతులను ఆకట్టుకున్నారు. ఇటీవల సివిల్ సర్వీసెస్‌లో జాతీయ స్థాయిలో 6వ ర్యాంక్ సాధించిన విజయవాడకు చెందిన దినేష్‌కుమార్, ఆస్ట్రేలియాకు చెందిన సన్యాసిన్ ప్రియదత్త హాజరయ్యారు.

**ఏటా యోగా దినోత్సవం: ఈఓ**

ఇకపై ప్రతి ఏటా శ్రీశైల దేవస్థానం ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని ఒక ప్రత్యేక వేడుకలా నిర్వహిస్తామని ఈఓ నారాయణభరత్‌గుప్త ప్రకటించారు. పురాణాలు పరమశివుడిని ఆదియోగిగా స్తుతించారని, అందుకే శ్రీశైలంలో యోగా కార్యక్రమం నిర్వహించామన్నారు.





మహానంది: విద్యార్థుల యోగాసనాలు. (ఇన్‌సెట్) శ్రీశైలం: శీర్షాసనంలో మల్లన్న ఆలయ ప్రధానార్చకులు మల్లయ్యస్వామి




వెలుగోడు: మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రాంభూపాల్‌రెడ్డి

**యోగాతో శారీరక, మానసిక వికాసం**

వెలుగోడు: యోగాతో శారీరక, మానసిక వికాసం సాధ్యమని ఎస్‌ఎన్‌ఎస్‌ఆర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ రాంభూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్‌ఎన్‌ఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ..యోగా, ప్రాణాయామం ద్వారా ఆరోగ్యవంతంగా జీవించవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవన విధానంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వర్ రెడ్డి, అధ్యాపకులు రాజేంద్ర కుమార్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ విద్యాసాగర్ పాల్గొన్నారు.

**ఆరోగ్యానికి యోగా అవసరం**

**ఆత్మకూరు:** ప్రతి వ్యక్తి ఆరోగ్యానికి యోగా అవసరమని ఎక్సైజ్ సీఐ కే జానకీరాం పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యోగాతో ఏకాగ్రత, ధారణ శక్తి పెంపొందించుకోవచ్చని చెప్పారు. ప్రధానంగా విద్యార్థులు యోగా చేస్తే ఎంతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అనంతరం ఆయన పలు యోగాసనాలను వేసి వాటి ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ విజయకుమార్, వైస్ ప్రిన్సిపల్ నాగరాజు, ఎన్ఎస్ఎస్ పీఓ అనిల్‌కుమార్, ఎక్సైజ్ ఎస్ఐ శిరీషాదేవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

**మహానందిలో..**

**మహానంది:** యోగా ఆసనాలు వేయడం ద్వారా ఆరోగ్యం మెరుగవుతుందని సమరసతా సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మప్రచారక్ బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. మండల కేంద్రం ఎం.తిమ్మాపురంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత యోగా ఆసనాలు వేయించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. అలాగే తిమ్మాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో యోగా గురువు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో యోగాసనాలు వేయించారు. మండల ధర్మ ప్రచారక్ శివప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**అమలాపురంలో..**

**ఆత్మకూరురూరల్:** మండలంలోని అమలాపురం ఎంపీ పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకున్నారు. పాఠశాల హెచ్ఎం బొజ్జయ్య, ఉపాధ్యాయులు పిల్లల చేత వివిధ రకాల యోగాసనాలను అభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ యోగ అభ్యసనం విద్యార్థులకు ముఖ్యమైనదన్నారు. యోగా ద్వారా విద్యార్థులలోని అంతర్గత సామర్థ్యాలు వెల్లడవుతాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రుక్మిణి, సుబ్బరాయుడు, జహీర్, మహేశ్వరి పాల్గొన్నారు.

సాక్షి Thu, 22 June 2017
epaper.sakshi.com//c/20068158

# NSS UNIT

## GOVT. DEGREE COLLEGE, ATMAKUR (K)

NSS ORIENTATION CLASSES





# 'పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత'



మొక్కలు నాటుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్

**ఆత్మకూరు:** పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్ పేర్కొన్నారు. సోమవారం కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో పర్యావరణ వ్యవస్థ ఎంతో కీలకమని పేర్కొన్నారు. మనిషి తన స్వార్థ ప్రయోజనాల కోసం చేస్తున్న చర్యలు పర్యావరణాన్ని వినాశనం చేస్తున్నట్లు చెప్పారు. ప్రతిఒక్కరూ తమ కనీస బాధ్యతగా భావించి మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ప్రత్యేకించి విద్యార్థుల పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అనిల్‌కుమార్, నారాయణ, నాగరాజు, జాన్, సోని, లత, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి Tue, 04 July 2017
epaper.andhrajyothy.com//c/20286763



# పర్యావరణాన్ని కాపాడుదాం

**ఆత్మకూరు:** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ కళాలలో సోమవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అనీల్ కుమార్, అధ్యాపకులు లత, సోని, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Tue, 04 July 2017
epaper.sakshi.com//c/20286880

# NSS UNIT

# GOVT. DEGREE COLLEGE, ATMAKUR (K)

TEACHERS DAY CELEBRATIONS-05-09-2017





# ఉపాధ్యాయ వృత్తి గౌరవమైనది



ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది



ఆత్మకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు నివాళి అర్పిస్తున్న అధ్యాపకులు

**ఆత్మకూరు:** ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవమైనదని స్థానిక ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సత్రూనాయక్ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర కీలకమైందన్నారు. అనంతరం రిటైర్డ్ ఉపాధ్యాయుల ప్రభాకర్‌ను, హెచ్‌ఎం సత్రూనాయక్‌ను ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. అంతకు ముందు దివంగత రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, కిశోర్, మహేశ్వర్ రెడ్డి, పద్మలత తదితరులు ఉన్నారు.




పుల్లారెడ్డి పాఠశాలలో..



**శ్రీశైలం ప్రాజెక్ట్‌లో..**

**శ్రీశైలంప్రాజెక్ట్:** శ్రీశైలం ప్రాజెక్ట్‌లోని వివిధ పాఠశాలల్లో గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీనియర్ టీచర్లను ఈ సందర్భంగా సన్మానించారు. విద్యార్థులు తమ గురువుల వేషాధారణలో హాజరై ఆకట్టుకున్నారు. సెంట్రల్ లొకాలిటీ ఎలిమెంటరీ పాఠశాలలో ఎలిమెంటరీ స్థాయి సీనియర్ ఉపాధ్యాయులు రవి, నాగలక్ష్మి, వెంకటేశ్వరమ్మ ను సన్మానించారు.

## గురువులే మార్గదర్శకులు

**వెలుగోడు:** గురువులే మార్గదర్శకులని ఎస్‌ఎస్‌ఎస్ ఆర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మండలంలో గురుపూజోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయులకు పూల మాలలు వేసి సన్మానించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను ఎంపిక చేసి పూలమాలలు, శాలువాలు, అవార్డులతో సత్కరించారు. ఎస్‌ఎస్‌ఎస్ ఆర్ డిగ్రీ కాలేజ్‌లో రిటైర్డ్ ఎంఈఓ రఘునాథరెడ్డిని



ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, వారు అంతే గౌరవంతో బాధ్యతలను నెరవేర్చాలని ఆయన సూచించారు.

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో:**

ఆత్మకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అనీల్ కుమార్, అధ్యాపకులు నాగరాజు, నాగలక్ష్మి, నారాయణ, చంద్రశేఖర్, లత, శికుమారి పాల్గొన్నారు.

- పట్టణంలోని పుల్లారెడ్డి పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావును సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటరమణ, గోపాల్, భరత్ పాల్గొన్నారు.
- ఆత్మకూరు పట్టణంలోని వీఆర్ హైస్కూల్ ప్రిన్సిపాల్ గంజి రాజశేఖర్, కరస్పాండెంట్ కుమార్, పద్మావతి హైస్కూల్‌లో కరస్పాండెంట్ జ్ఞానేశ్వరావు, లిటిల్ హైస్కూల్ కరస్పాండెంట్ ఇమ్మానియల్, శాంతి నికేతన్ కరస్పాండెంట్ దాసు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# NSS UNIT

## GOVT. DEGREE COLLEGE, ATMAKUR (K)

INTERNATIONAL DAY OF PRESERVATION OF OZONE LAYER 16-09-2018



**Fig: NSS Volunteers performed skit on Importance of Preservation of Ozone Layer**

# NSS UNIT

## GOVT. DEGREE COLLEGE, ATMAKUR (K)

AIDS DAY RALLY 01-12-2017









# NSS UNIT

## GOVT. DEGREE COLLEGE, ATMAKUR (K)

TRAINING PROGRAMME ON DISASTER MANAGEMENT & FIRST AID IN COLLABORATION WITH RED CROSS SOCIETY

### విద్యార్థులు విపత్తు నివారణ చర్యల్లో శిక్షణ పొందాలి

- సీఐ బత్తుల కృష్ణయ్య
- విపత్తుల నష్ట నివారణపై డిగ్రీ విద్యార్థులకు వర్క్‌షాప్ ప్రారంభం



మాట్లాడుతున్న సీఐ బత్తుల కృష్ణయ్య

ఆత్మకూరు రూరల్: విపత్తులు వాటిల్లినప్పుడు వాటి నుంచి ప్రజలను రక్షించడంలో ముఖ్యపాత్ర పోషించేందుకు విద్యార్థులు విపత్తు నివారణ చర్యల్లో శిక్షణ పొందాలని సీఐ బత్తుల కృష్ణయ్య అభిలషించారు. ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం 'విపత్తుల నష్ట నివారణ, పర్యవేక్షణ, ప్రాథమిక చికిత్స' అన్న అంశంపై ఏర్పాటు చేసిన మూడు రోజుల వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించి ఉపన్యసించారు. విద్యార్థులు విపత్తుల సమయంలో తమను తాము రక్షించుకోవడమే కాక ప్రజలను, వారి ఆస్తులను కాపాడడంలో ముందుండాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ, అగ్నిమాపక శాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ వర్క్‌షాప్‌లో తొలిరోజు సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లత అధ్యక్షత వహించారు. రెడ్‌క్రాస్ సొసైటీ రీజనల్ కోఆర్డినేటర్ భీమ శంకరరెడ్డి విపత్తుల వర్గీకరణ, నివారణ, పర్యవేక్షణ అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అనిల్‌కుమార్, హరిబాబు రెడ్‌క్రాస్ క్షేత్రాధికారి నాగేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి Fri, 01 December 2017
epaper.sakshi.com//c/24198825

### 'యువతలో సామాజిక బాధ్యత పెరగాలి'



విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్

ఆత్మకూరు: విపత్తుల సంభవించే సమయంలో యువత సామాజిక బాధ్యతను పెంచుకొని చేయూత నివ్వాలని మున్సిపల్ చైర్మన్ శివపురం నూర్‌మహ్మద్ సూచించారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన సంక్షేమ శాఖ సహకారంతో రెడ్‌క్రాస్ సొసైటీ, అగ్నిమాపక శాఖలు సంయుక్తంగా నిర్వహించిన విత్తుల నివారణ యాజమాన్య పద్ధతు, ప్రథమ చికిత్స అనే అంశంపై నిర్వహించి అవగాహన సదస్సు కార్యక్రమానికి ఆయన పాల్గొని మాట్లాడారు. విపత్తుల్లో యువత చూపాల్సిన బాధ్యతలపై అవగాహన సదస్సులను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో బాధితులను ఆదుకునేందుకు ముందుండాలని సూచించారు. అగ్ని ప్రమాదాల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించేలా తోడ్పాటునందించాలని ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థులకు ప్రశంస పత్రాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ లత, రెడ్‌క్రాస్ రీజనల్ కోఆర్డినేటర్ భీమశంకరరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అనిల్‌కుమార్, జిల్లా రెడ్‌క్రాస్ అధికారి నాగేంద్ర ఉన్నారు.

ఆంధ్రజ్యోతి Sun, 03 December 2017
epaper.andhrajyothy.com//c/24198992

# NSS UNIT

## GOVT. DEGREE COLLEGE, ATMAKUR (K)

HUMAN RIGHTS AWARENESS PROGRAMME 10-12-20-17









**FIG: Documentary on Manual Scavenging in India**

# NSS UNIT

## GOVT. DEGREE COLLEGE, ATMAKUR (K)

**JANMABHOOMI-MAAVOORU ACTIVITIES $2^{ND}$ JANUARY-$11^{TH}$ JANUARY 2018**




**Fig: Dr B. Latha, Principal, GDC, ATMAKUR addressing the school students about Leadership Qualities.**



**Fig: As a part of JanmaBhoomi Maavooru programme, Health Camp is organised at Venkatapuram village**

**JANMABHOOMI-MAAVOORU ACTIVITIES 2ND JANUARY-11TH JANUARY 2018**

**NEWS PAPER CLIPPINGS**

## విద్యార్థుల మానవహారం

**ఆత్మకూరురూరల్:** ఆత్మకూరు ప్రభుత్వ డిగ్రీకళాశాల విద్యార్థులు శుక్రవారం పట్టణంలోని సంగమేశ్వర సర్కిల్‌లో బహిరంగ మలవిసర్జనపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ బాశెట్టి లత, అధ్యాపకులు నారాయణ, చంద్రశేఖర్, సోని, జాన్ , వెంకట సుబ్బయ్య, శివరామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై జాగ్రత్త వహించండి

**ఆత్మకూరురూరల్:** గ్రామీణులు ఆరోగ్యంపట్ల జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులు సూచించారు. ప్రతి వ్యక్తికి వైద్యం ప్రతి వయసులో ఆరోగ్యం అన్న అంశంపై బుధవారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక పీహెచ్‌సీలో జన్మభూమి – మాఊరు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి రాయలసీమ యూనివర్సిటీ డీన్ ప్రొఫెసర్ సంజీవరావు హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ భీశెట్టి లత, జన్మభూమి సమన్వయకర్త అనిల్ కుమార్,అధ్యాపకులు మోహన్‌నాయుడు, సోని తదితరులు పాల్గొన్నారు.

## జన్మభూమి కార్యక్రమంలో.. డిగ్రీ కళాశాల విద్యార్థులు

**ఆత్మకూరురూరల్:** జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శుక్రవారం కూడా వెంకటాపురంలో శ్రమదానం కొనసాగించారు. ఆరోగ్య ఉప కేంద్రం చుట్టు పెరిగిన కంప చెట్లను తొలగించి శుభ్ర పరిచారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

**APPRECIATION OF NSS UNIT-NEWS PAPER CLIPPINGS**



కర్నూలు • గురువారం 24 సెప్టెంబర్ 2015 9

# సమాజాభివృద్ధే ఎన్ఎస్ఎస్ లక్ష్యం

ఆత్మకూరు ఎన్ఎస్ఎస్ సేవకులు ఆదర్శప్రాయం

## ఏడాదిలో అన్ని కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నాం

## ఎన్ఎస్ఎస్ పట్ల యువత ఆకర్షితులు కావాలి

## నాటికలతో ప్రజలను చైతన్యపరిచాం

## సమాజ సేవ చేయడం ఆనందంగా వుంది

## దత్తత గ్రామానికి సేవలందించడం సంతోషకరం

నాగరికత రోజురోజుకూ పెరుగుతున్న ఆధునిక యుగంలో యువత చదువుతో పాటు సమాజం పైనా దృష్టి సారిస్తున్నారు. ప్రజాసేవ, సాంఘిక కార్యక్రమాలతో ప్రజల్లో అవగాహన కల్పించటం, పర్యావరణాన్ని పరిరక్షించి పాఠాలను ఔపాసన పట్టడం చేస్తున్నారు. విద్యాభ్యాసం సమయంలో కళాశాల గోడలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి, వారి సమస్యలు తెలుసుకుని వాటిపై స్పందించి చేతనైనంత సహాయం చేస్తున్నారు. ఆత్మకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) విభాగం విద్యార్థులు సేవా కార్యక్రమాలు చేస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

- న్యూస్‌టుడే, ఆత్మకూరు పట్టణం



గ్రామంలో శ్రమదానం చేస్తున్న విద్యార్థులు

# యువత... స్ఫూర్తి ప్రదాత

■ కృష్ణాపురం గ్రామం దత్తత స్వీకరణ ■ సాంఘిక నాటకాలతో ప్రజలకు అవగాహన

ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సమాజ శ్రేయస్సుకు నడుం బిగించారు. మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామాన్ని దత్తతగా స్వీకరించారు. గ్రామంలో పారిశుద్ధ్యం, విద్య, పర్యావరణ పరిరక్షణ, ఆచార వ్యవహారాలపై ప్రజలను చైతన్యపరుస్తున్నారు.

ఆత్మకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2010 ఏడాది నుంచి ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. కళాశాలకు చెందిన 120 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్‌లో సభ్యత్వం తీసుకున్నారు. రోజువారీ కార్యక్రమాల కింద మూడవ శనివారం కళాశాల ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపడుతున్నారు. మొక్కల పెంపకం, దినోత్సవాలపై అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ప్రత్యేక శిబిరం కింద ఏడాదిలో వారంరోజుల పాటు ఒక గ్రామంలో ప్రత్యేకకార్యక్రమాలు చేస్తున్నారు.

## దత్తత గ్రామంలోని అంశాలు

**స్వచ్ఛభారత్:** గ్రామంలోని పంచాయతీ కార్యాలయం, ప్రాథమిక పాఠశాల, దేవాలయం, తటాకం ప్రదేశాల్లో పిచ్చి కలుపు మొక్కలు కంపచెట్లు ఉండటం వల్ల విషపురుగుల సంచారం ఉండేది. స్వచ్ఛభారత్ కార్యక్రమం వల్ల పిచ్చి మొక్కలను తొలగించి, బురద ప్రదేశాల్లో శుభ్రం చేయించారు.

**సాంఘిక దురాచారాలు:** గ్రామంలో సాంఘిక దురాచారాలు కొనసాగుతున్నట్లు తెలుసుకొన్నారు. దీనికి ప్రజల అమాయకత్వం, నిరక్షరాస్యత కారణమని భావించి, ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు. ఆడపిల్ల ఇంటికి దీపంలాంటిదనీ మానసికంగా చైతన్యం తీసుకొచ్చారు. రాజకీయాలను పక్కనపెట్టి ఐకమత్యంగా ఉంటే అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు.

**వయోజన విద్య:** వృద్ధులు, మహిళలకు రాత్రి వేళల్లో అక్షరాలు నేర్పించారు. దీని ఫలితంగా వేలిముద్రలు వేయటం నుంచి సంతకాలు చేయటం, బ్యాంకు పత్రాల్లో రాసుకోవటం నేర్చుకున్నారు. 5వ తరగతి విద్యార్థులు డ్రాపౌట్ అధికంగా ఉందని గుర్తించి అధికారులకు వివరించారు.

**పర్యావరణ పరిరక్షణ:** మొక్కలను పెంచటం వల్ల పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని విద్యార్థులు వివరించారు. గ్రామంలోని ఖాళీ ప్రదేశాల్లో మొక్కలను పెంచటం నేర్పించారు. మట్టి వినాయకుల వల్ల కాలుష్యం తగ్గుతుందని వెల్లడించారు. గ్రామంలో లభ్యమయ్యే మందు మొక్కలు, ఆవశ్యకత, గృహ వైద్యంలో వినియోగంపై సూచనలు చేశారు.



### ప్రజాసేవకు అవకాశం

-నాగేంద్ర, బీజడ్‌సీ

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు అసౌకర్యాలు, సమస్యలతో సతమతమవుతున్నారు. మురుగు కాల్వల లేమి, పారిశుద్ధ్యం లోపించటం రోగాలబారిన పడుతున్నారు. ఎన్‌ఎస్‌ఎస్‌లో గ్రామంలో పర్యటించి ప్రజా సమస్యలు తీర్చటం వల్ల ప్రజలకు సేవ చేసే అవకాశం లభించింది.



### ప్రజలను చైతన్యపరుస్తున్నాం

-సుబ్బలక్ష్మి, బీజడ్‌సీ

ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం సందర్భంగా ప్రజల బాగోగుల్లో పాలుపంచుకోవటం సంతోషంగా ఉంటోంది. ప్రజలను చైతన్యపర్చడం మా కార్యక్రమాల్లో ప్రధానమైనది. చిన్న పిల్లలు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను చెబుతున్నారు. మౌలిక వసతులలేమి అధికంగా ఉంటుందని వారంటున్నారు. చిన్న చిన్న సమస్యలను తాము పరిష్కరించిన తర్వాత ప్రజల స్పందన ఆనందాన్ని కలిగిస్తోంది.



### ప్రకృతి విపత్తులపై శిక్షణ

-అనీల్‌కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి

ప్రకృతిలో విపత్తులపై విద్యార్థినీ, విద్యార్థులను సమాయత్తం చేయాలి. ప్రకృతి విపత్తుల నుంచి ప్రజలను ఎలా కాపాడాలన్నది నేర్పిస్తే భవిష్యత్తులో ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. భవిష్యత్తులో విద్యార్థులు రక్తదానం చేసేలా ప్రోత్సహించటంతోపాటు ప్రత్యేక రక్తదానం శిబిరాలు ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉంది.

# సేవే లక్ష్యం

ఆత్మకూరులో కళాశాల ప్రాంగణం పరిధిలో మొక్కలు నాటి సంరక్షిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు (ఫైల్)



వనం-మనం ప్రోగ్రాంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు(ఫైల్)

కర్నూలులో వర్షంతో - పరిశుభ్రం కార్యక్రమంలో విద్యార్థులు (ఫైల్)



వనం-మనం కార్యక్రమంపై కాలనీ వీధుల్లో ర్యాలీ (ఫైల్)

విద్యార్థులు పాఠ్యాంశాలు కాదని, పుస్తకాలు, పరీక్షలేగాక లోకాన్ని తెలుసుకోవాలి. విద్యార్థులతోపాటు సామాజిక సేవా చింతన అలవర్చుకోవాలి. అప్పుడే సమగ్ర వ్యక్తిత్వం రూపొందుతుంది. సమాజ వికాసం వల్ల ఉన్నత మానవీయ దృక్పథం రూపొందుతుంది. ఎన్.ఎస్.ఎస్ దానికి దోహదపడుతోంది. జాతీయ సేవా పథకం పేరుతో 1969 సెప్టెంబరు 24న అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి వీకేఆర్‌వీ రావు దీన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి విద్యార్థులకు స్వచ్ఛంద సేవా చైతన్యం పెంచడం ద్వారా దేశ అభ్యున్నతిలో భాగం చేయడానికి ఈ సంస్థ అనేక కార్యక్రమాలు చేపడుతోంది. మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులను సమీకరించి లక్షలాది మంది స్వచ్ఛంద సేవకులను తయారు చేస్తోంది. సామాజిక వికాసంలో ఎన్.ఎస్.ఎస్ సేవా నిరతి అందరికీ తెలిసిందే. సెప్టెంబరు 24 శనివారం ఎన్.ఎస్.ఎస్ ఆవిర్భావ దినం సందర్భంగా ప్రత్యేక కథనం... - కర్నూలు (కల్చరల్)/ఆత్మకూరు

- సమాజ హితం కోసం ఎన్ఎస్ఎస్
- జాతీయాభివృద్ధిలో లక్షలాది విద్యార్థులను భాగం చేస్తున్న సేవా సంస్థ
- జిల్లాలో క్రియాశీల సేవా కార్యక్రమాల్లో ...
- నేడు ఎన్ఎస్ఎస్ దినోత్సవం



ఎన్ఎస్ఎస్ చిహ్నం

[illegible]

## ప్రత్యేక దినాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ..

[illegible]

## ఎన్ఎస్ఎస్ సేవల్లో జిల్లా విద్యార్థులు ముందంజ

[illegible]

## జిల్లాలో ఎన్ఎస్ఎస్ సేవలు..

[illegible]

## ఆత్మకూరు ఎన్ఎస్ఎస్ సేవకులు

[illegible]

## కృష్ణా పుష్కరాల్లో..

[illegible]

## ● సంఘంలో మనమూ భాగస్వాములమే కదా...

[illegible]



## విద్యార్థులకు ఒక మంచి అవకాశం...

[illegible]



[illegible]

## గ్రామాల్లో సేవలు అందిస్తున్నాం.

[illegible]



[illegible]

## సేవలతో సంతృప్తి ఉంది..

[illegible]



[illegible]

## అన్ని కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నాం

[illegible]



[illegible]

## సేవ చేయడంలో ఆనందం వుంది

[illegible]



[illegible]



సామాజిక సేవలో యువత

మేదరి బిడ్డ... మేధావి

కళ..కాలం

'అవసరం' తీర్చారు..

అవార్డు పొందారు

**NSS SPECIAL CAMP ACTIVITIES 2017-2018**

# NSS UNIT

## GOVERNMENT DEGREE COLLEGE

## ATMAKUR (K), KURNOOL (DT)

# N.S.S. SPECIAL CAMP

## FROM 23-02-2018 TO 01-03-2018

## AT

## VENKATAURAM VILLAGE

## ATMAKUR (M), KURNOOL (DT)

# N.S.S. SPECIAL CAMP REPORT

**Sri. JUPUDI ANIL KUMAR**
NSS PO

**Dr. BASHETTY LATHA**
PRINCIPAL & NSS CHAIRMAN

# GOVERNMENT DEGREE COLLEGE

## ATMAKUR, KURNOOL (DT)

## N.S.S. SPECIAL CAMP FROM 23/02/2018 to 01/03/2018 AT

## Venkatapuram Village, Atmakur (M), Kurnool (Dist)

## DETAILED REPORT

- ✓ Name of the College : Govt. Degree College, Atmakur (K)
- ✓ Name of the Principal& Cell No. : Dr B.Latha, 9490405557
- ✓ Name of the P.O. & Cell No. : J. Anil kumar, 9666241858
- ✓ Name of the Village :Venkatapuram
- ✓ Period of special Camp :23-02-2018 to 01-03-2018 (i.e.7Days)
- ✓ Date and Time of Arrival : 23-02-2018, 07.00 A.M.
- ✓ Date and Time of Departure : 01-03-2018, 07.00 P.M.
- ✓ No. of Volunteers participated :50
- ✓ Place of Accommodation : Z.P. High School, Venkatapuram & Social Welfare Hostel

**NSS PO** **PRINCIPAL**

## DETAILS OF VISITORS

- Dr B.Latha, Principal, Govt. Degree College, Atmakur (K)
- Sri Rajasekhar Babu, Tashildhar, Atmakur(K)
- Sri L. Nagaraju, Lecturer in Mathematics & Vice Principal, Govt. Degree College, Atmakur (K)
- Sri G. Narayana, Lecturer in Economics, Govt. Degree College, Atmakur(K)
- Sri B. Siva Rami Reddy, Lecturer in Physics, Govt. Degree College, Atmakur(K)
- Sri S.Sony, Lecturer in English, Govt. Degree College, Atmakur(K)
- A.Mohan Naidu, Lecturer in Zoology, Govt. Degree College, Atmakur(K)
- Sri H. Hanumantha Rao, H.M, ZP High School, Venkatapuram
- Smt Hymavathi, H.M, MPP School, Venkatapuram
- Sri M. Rajeswar goud, Teacher, MPP School, Venkatapuram
- Sri R. Kalavathi, Teacher, MPP School, Venkatapuram
- Sri Rajasekhar, Teacher, MPP School, Venkatapuram
- Sri BalajiNaik, Teacher, MPP School, Venkatapuram
- Sri Prakash Rao, Sarpanch, Venkatauram.
